తెలంగాణ శాసనసభ
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు అడ్వర్టైజ్మెంట్స్ మరియు వార్తల కోసం
సంప్రదించండి: 9100900931
TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ
TELANGANA SHASANA SABHA
తెలుగు దినపత్రిక
సంపుటి : 02 సంచిక : 204 | ఎడిటర్ పాలగోని రాజేష్ | 07 మంగళవారం జనవరి 2025 | పేజీలు 8 వెల 4

-ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
-ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరు
-హైదరాబాద్ అభివృద్ధే.. తెలంగాణ అభివృద్ధి అన్న సీఎం
-ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్న రేవంత్ రెడ్డి



# పాతబస్తీ అభివృద్ధి, మెట్రోపై మజ్లిస్ పార్టీతో చర్చిస్తాం:

పాతబస్తీ అభివృద్ధి, మెట్రోపై మజ్లిస్ పార్టీతో చర్చిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఈ మార్గంలో బెంగళూరు హైవే వరకు ఉన్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు జూపార్క్ నుంచి ఆరాంఘర్ వరకు 4.08 కిలోమీటర్ల పొడవునా ఫ్లైఓవర్ నిర్మించారు. దీనికి రూ.800 కోట్లు ఖర్చయింది. ఈ ఫ్లైఓవర్‌కు ఇటీవల మరణించిన మన్మోహన్ సింగ్ పేరును పెట్టారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గతంలో వైఎస్సార్ హయాంలో 11.5 కిలోమీటర్ల మేర అతిపెద్ద ఫ్లైఓవర్ పీవీ ఎక్స్‌ప్రెస్ నిర్మించుకున్నామన్నారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించామని, ఇది నగరంలో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు.హైదరాబాద్ నగర అభివృద్ధే... తెలంగాణ అభివృద్ధి అన్నారు. రోడ్ల విస్తరణ, మెట్రో నిర్మాణం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సి ఉందన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆక్రమణల వల్ల హైదరాబాద్ సుందరీకరణ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి నిధులు కావాలని ప్రధాని నరేంద్రమోదీని అడిగామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్నారు.హైదరాబాద్ నగర అభివృద్ధికి కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ కలిసి పనిచేస్తాయన్నారు. త్వరలో మజ్లిస్ ఎమ్మెల్యేలను పిలిచి హైదరాబాద్ అభివృద్ధి, పాతబస్తీ మెట్రోపై చర్చిస్తామన్నారు. పాతబస్తీకి మెట్రో వచ్చి తీరుతుందన్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతోందని, గంటల తరబడి వాహనాలు రోడ్ల మీదే ఉండటంతో కాలుష్యం పెరుగుతోందని, కోట్లాది రూపాయల ఇంధనం ఖర్చవుతోందన్నారు

# ప్రధాని మోదీతో సత్య నాదెళ్ల భేటీ

ప్రధాని నరేంద్రమోదీతో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల భేటీ అయ్యారు. ఏఐను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని సత్య నాదెళ్ల తెలిపారు. ప్రధానితో భేటీ అనంతరం సత్య నాదెళ్ల ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయనుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందడానికి వీలుగా తమ సేవలను విస్తరిస్తామని పేర్కొన్నారు.సత్య నాదెళ్ళతో భేటీపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ వంటి అంశాలపై చర్చించినట్లు చెప్పారు. మన దేశంలో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి సత్య నాదెళ్ల నుంచి తెలుసుకున్నానని, అందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.




# 2026 మార్చి నాటికి దేశంలో నక్సల్స్ కథ ముగిస్తాం

-: అమిత్ షా

-ఛత్తీస్ గఢ్ లో పంజా విసిరిన మావోలు
-9 మంది జవాన్ల మృతి
-వచ్చే ఏడాది కల్లా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామన్న అమిత్ షా



3

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

నాదెండ్ల మనోహర్
-ఈ నెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ
-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
-ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత



తెలంగాణలో

# రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తోంది


రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి సీఎం స్థాయిలో వ్యవహరిస్తున్నారన్న కేటీఆర్
ఎమ్మెల్యే బదులు అధికార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని మండిపాటు
విచ్చలవిడిగా అధికారాన్ని చెలాయిస్తున్నారని విమర్శ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కనీసం వార్డ్ మెంబర్ గా కూడా గెలవని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి సీఎం స్థాయిలో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే బదులు అధికార కార్యక్రమాల్లో తిరుపతి రెడ్డి ఎలా పాల్గొంటున్నారని ప్రశ్నించారు. కల్యాణలక్ష్మి చెక్కులను ఏ అధికారంతో పంపిణీ చేస్తున్నారని నిలదీశారు. ఇలాంటివి రేవంత్ రెడ్డి అరాచక పాలనలోనే జరుగుతాయని దుయ్యబట్టారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. ప్రొటోకాల్ తో సంబంధం లేకుండా రెండు కాన్వాయ్ లు, గన్ మన్లతో విచ్చలవిడిగా తిరుపతి రెడ్డి అధికారాన్ని చెలాయిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కొడంగల్ కు కొత్త ఎమ్మెల్యే కావాలనుకుంటే మరోసారి ఎన్నికలు నిర్వహిస్తే సరిపోతుందని అన్నారు. ఈ కుటుంబ పాలన, రాజ్యాంగేతర వ్యవస్థ దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణలో జరిగే విషయాలు తెలుసా? అని అడిగారు.



# ఏ అభివృద్ధి కార్యక్రమమైనా కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రంలో అమలు చేస్తాం

-పీఎం సూర్య ఘర్ కింద కుప్పంలో ప్రతి ఇంటికి సౌర పలకలు ఏర్పాటు చేస్తామన్న సీఎం
-కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్స్ అమర్చుతామని వెల్లడి



4

ఇప్పుడు మన ఇంటి పైనే విద్యుత్ తయారవుతోందన్న చంద్రబాబు
రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలన్నా మొదట కుప్పంలో ప్రయోగించాకే రాష్ట్రమంతటా అమలు చేస్తానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఎం సూర్య ఘర్ కింద నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వంద శాతం రాయితీతో సౌర పలకలు ఏర్పాటు చేసి విద్యుత్ అందించడమే అందించడమే తన లక్ష్యం అన్నారు. కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్స్ అమర్చుతామన్నారు.
మన ఇంటి పైనే కరెంటు ఉత్పత్తి చేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. తన చిన్నప్పటి రోజుల్లో కరెంటు సరిగా ఉండేది కాదని గుర్తు చేసుకున్నారు. లాంతర్ల దగ్గర చదువుకునేవాళ్లమన్నారు. కరెంట్ ఎక్కడో తయారవుతుందని, కానీ సౌర పలకల ద్వారా మన ఇంటి పైనే విద్యుత్ తయారవుతుందన్నారు

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గ ప్రారంభించిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్‌ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు.చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యానించారు.ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారుఝ





# ఇబ్రహీంపట్నం డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు

ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి శాసనసభ జనవరి 6
రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సోమవారం నాడు మన్నెగూడ ఆర్టీవో కార్యాలయం ఎం వి ఐ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఎం వి ఐ అనూష పాల్గొని డ్రైవింగ్ చేయుచున్నప్పుడు సెల్ ఫోన్ వాడకం, రోడ్డు భద్రత గురించి డ్రైవర్లకు వివరించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. డిపో మేనేజర్ వెంకట నరసప్ప మాట్లాడుతూ డ్రైవర్లు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లు ఉపయోగించవద్దని ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు కారణంగా ఓవర్టేక్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ అనూష, డిపో మేనేజర్ వెంకట నరసప్ప, అసిస్టెంట్ మేనేజర్ కె. రాజేష్, సూపర్వైజర్లు, కండక్టర్లు,డ్రైవర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం బాలామృతంపై తల్లులకు అవగాహన సదస్సు



చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
గట్టుప్పల్ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం - 1 సెంటర్ లో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల్లో అందించి పౌష్టికాహారం బాలామృతంపై తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడీ టీచర్ రామ మాట్లాడుతూ 6 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం తినిపించి ఇది పౌష్టికాహారం అని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, భువనేశ్వరి, అంకిత, ప్రసన్న, పూజ, వాణిశ్రీ, ఆయా మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ అభివృద్ధి పై ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం



జహీరాబాద్, శాసనసభ న్యూస్ జనవరి 6
జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ , తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి వివిధ శాఖల అధికారులతో సోమవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, వివిధ శాఖల అధికారులు,యంపిడిఓలు,ఎమ్మార్వో లు,మున్సిపల్ కమిషనర్ , నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం .



తుర్కయంజాల్,జనవరి 06(శాసన సభ ):
తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి మునుగనూర్
గ్రామంలోసోమవారం శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది.స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ , మల్ రెడ్డి రాం రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, హయత్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిలను స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి శాలుతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం నిర్మించాలి

### -జెర్రిపోతుల ధనంజయ

చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం నిర్మించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేర్మట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం లేక పోవడం వల్లన గ్రామ పంచాయతీ భవనంలోనే నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఈ గ్రామానికి నాలుగు గ్రామాల ప్రజలైన ధోని పాముల, జోగి గూడెం, తిమ్మారెడ్డి గూడెం, తుమ్మల పల్లి గ్రామాల ప్రజలునేర్మట గ్రామానికి వస్తారని, ఈ గ్రామంలోని సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు ఈరటి వెంకన్న, బల్లెం స్వామి, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన కారు.

### -నుజ్జునుజ్జయిన ఆటో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు.



చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 6
అతివేగంగా వచ్చిన కారు ఆటోను బలంగా ఢీ కొట్టిన సంఘటన నాగార్జునసాగర్ హైదరాబాద్ -ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి ఎస్సై బీనమోని యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం సోమవారం నాడు ఉదయం 11-30 గంటల ప్రాంతంలో హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే పైన దేవులతండ గ్రామ శివారులో గల మూలమలుపు వద్ద కుర్మేడ్ వైపు వెళ్తున్న %ూ32ు%1457 నెంబర్ గల ఆటోను ఎదురుగా %ూ02జుజీ%4284 నెంబర్ గల ఐ10 కారు డ్రైవర్ తన కారును అతివేగంగా నడుపుకుంటూ వచ్చి ఆటోను ఢీ కొట్టాడు. ఆటో డ్రైవర్ వురే శివ తండ్రి బలరాం 22 ఆటలో ప్రయాణిస్తున్న బైకని నరసింహ్మా తండ్రి సత్తయ్య, బైకని శివ తండ్రి సత్తయ్య, అందరి నివాసం అందుగుల గ్రామం, మాడ్గుల మండలం లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం చేసిన కారు డ్రైవర్ తన కారును వదిలి పారిపోయినాడు. ఆటో డ్రైవర్ వురే శివ బాబాయి వురే కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

# అసంపూర్తిగా ఉన్న గొల్లగూడెం రైతులు



చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
చండూర్ మండల పరిధిలోని గొల్లగూడెం వాగు నీరు ఇడికూడ చెరువులోకి వెళ్ళే మార్గం మద్యలో బాట వుంది. ఈ బాట బంగారిగడ్డ నుంచి గొల్లగూడెం వెళ్లే మద్యలో వుంటుంది. గొల్లగూడెం గ్రామ రైతులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ముందు మంజూరు చేయడం జరిగింది. పనులు కూడా ప్రారంభించారు. కంకర, ఇసుక పోయించారు కానీ పనులు అర్థాంతరంగా ఆపివేశారు . ఈ దారి నుండి ఎక్కువగా నడిచేది మేమే అని ఎవరికి చేపలో తెలియని పరిస్థితిలో ఉన్నామని రైతులు చెప్పారు. లోకల్ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తారని ఆశిస్తున్నామని అన్నారు.




# మహిళా సంఘాలు చెల్లించిన డబ్బులు రికవరీ చేయాలంటూ బ్యాంకు ఎదుట మహిళల ధర్నా

దేవరకొండ, శాసనసభ న్యూస్ ప్రతినిధి నవరి 06 మహిళా సంఘాలు చెల్లించిన డబ్బులను బ్యాంక్ లో జమ చేయకుండా వారి సొంతానికి వాడుకొని గోల్మాల్ చేసిన మిని బ్యాంక్ నిర్వాహకులు కుంభం మహేష్ తిమ్మాపురం వ్యక్తి నుంచి డబ్బు రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు దేవరకొండ యూనియన్ బ్యాంకు ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. పూర్తి వివరాలలోకి వెళితే నేరేడుగోమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన యూనియన్ మినీ బ్యాంకు(కస్టమర్ పాయింట్) నిర్వాహకులు కుంభం మహేష్ మహిళా సంఘాలు, కొంత మంది రైతులు చెల్లించిన డబ్బును బ్యాంక్ లో కట్టకుండా తన సొంతానికి వాడుకొని మోసం చేశారనిగ్రామ మహిళా సంఘాల సభ్యులు సోమవారం యూనియన్ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు.మహిళా సంఘాల సొమ్ము, రైతుల సొమ్ము సుమారు 6 లక్షల పైచిలుకు రూపాయలతో మోసం చేశారని పేర్కొన్నారు.

**బ్యాంకు మేనేజర్ వివరణ:**
దీనికి సంబంధించి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్ ను వివరణ అడగగా మహిళా సంఘాల డబ్బులను జమ చేయకుండా కాజేసిన విషయం వాస్తవమేమని,కుంభం మహేష్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ను తొలగిస్తున్నట్టు, మహిళా సంఘాల నుంచి జమ చేయకుండా తీసుకున్న డబ్బును వడ్డీతో సహా రికవరీ చేస్తామన్నట్టుగా బ్యాంకు మేనేజర్ తెలిపారు.

# ప్రజావాణికి (52) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 6



ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులనుఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలనజరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ %-% 21, ఇతర శాఖలకు %-% 31, మొత్తం 52 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో విజేతలను అభినందించిన ఎస్సై

### -టైక్వాండో విజేతలకు ఘన సన్మానం

### -తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎమ్.డి.రేయాన్ 8 వ తరగతి బంగారు పతకం, ఎన్.మధుశ్రీ 7వ తరగతి రజిత పతకం మరియు బి. అనన్య కాంస్య పతకాలను సాధించి తమ సత్తా చాటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు చండూర్ ఎస్సై నార్సింగ్ వెంకన్న గౌడ్ శాలువాలు కప్పి, మెడల్స్ ను మరియు సర్టిఫికేట్లను అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు రాష్ట్ర స్థాయి, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించి పాఠశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం మరియు శారీరక దృఢత్వం కోసం టైక్వాండో విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని, మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మరియు వారిలో ఆత్మస్థైర్యం పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాల్లో వారిని పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, గణేష్, కోచ్ రమేష్, తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించి, ఆశీర్వదించారు.



# స్ఫూర్తి

## అడుగులు

అడుగులు వేసే శబ్దాన్ని గమనించారా
అడుగులంటే ఏమనుకున్నారు
అడుగులు జీవితపు లక్ష్యాలు

పెద్ద పెద్ద శబ్దాలు చేస్తు వేసే అడుగులు
మధ్య మధ్యలో కూలిపోయే మరకలు
గమ్యం తోచక వేసే అడుగులు
అడవిలో రాలిపోయే ఆకులు

ఎండమావులను కలలు కనే పాదముద్రలు
రాతినేల పై సంద్రాలను సృష్టించే సాధనలు
పనిచేయని టచ్ స్క్రీన్ ఫోన్ లాంటి అడుగులు
చెల్లాచెదురుగా పడి వుండే ఆచరణలు

ఆదర్శపు అడుగులు ఊరికే గోలచేయవు
పూలగంధంలా జనారణ్యంలో వ్యాపించు
పరికించి చూడండీ సులువేమి కాదు
ఎన్ని శ్రమపు ఛాయలో
ఎంతటి అకుంఠిత ఉద్దీపన దీక్షయో
ఈ అడుగుల ముద్రలు

నేటి అడుగులోని నిశ్శబ్దం
రేపు కాబోయే ప్రభంజనం
అడుగులు కనుమరుగు కావొచ్చు
కానీ గమ్యాలు మేల్కొనే వుంటాయి

డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

# జైకేసారం గ్రామంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**- సిపిఎం**



చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎదుట ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేక సమస్యల కేంద్రాలుగా గ్రామాలు ఉన్నాయని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం గ్రామాలపై నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. గ్రామపంచాయతీ నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ సమస్యలను గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందించడం జరిగింది. గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బోధస్ వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, నాయకులు మాడగొని మారయ్య, ఎడ్ల నరసింహ, రాగిరి యాదయ్య, పొట్ట సాంబశివులు, పరుసగొని లింగస్వామి,బోదాస్ నరేష్,దొడ్డి రాములమ్మ, పాలమాకుల లక్ష్మమ్మ, వనం విజయకుమార్, పాలమాకుల రాకేష్, రుద్రగోని మధు, సమ్మిరెడ్డి సత్తిరెడ్డి, అన్నం రాముడు,గంగాదేవి లింగస్వామి,తుపాకుల సాయి, తుపాకుల వినయ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కన్నులపండువగా శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

%తుర్కయంజాల్ జనవరి 6 (శాసన సభ ):
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి లోని తొర్రూర్ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంభ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు, తుర్కయంజాల్ సహకార బ్యాంకు డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి , కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్,తాళ్ల నిరంజన్ గౌడ్, వంగేటి జనార్ధన్ రెడ్డి, గౌడ సంఘ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొత్త శ్రీరాములు గౌడ్, బాలగోని జగన్ గౌడ్, నక్క శ్రీధర్ గౌడ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, నక్క సుమన్ గౌడ్ , నక్క కొండల గౌడ్, నక్క నర్సింగ్ గౌడ్ లు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన పానగల్ శివం కాలనీ వాసులు

**-రియల్ మాయ...! -అందమైన బ్రోచర్లతో మాయమాటలతో బురిడీ**

**-మాకు న్యాయం చేయండి అని కలెక్టర్ ను ఆశ్రయించిన నల్గొండ పానగల్ శివం కాలనీ వాసులు**



చండూర్ జనవరి 6 (శాసనసభ న్యూస్):
నల్గొండ జిల్లాలో పానగల్ శివం కాలనీ వాసులు వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన సంస్థ సిరి ఇన్ ఫ్రా ప్రతినిధుల మాటలు నమ్మి అందులో ప్లాట్లు కొని మోసపోయామని జిల్లా కలెక్టర్ కు మొరపెట్టుకున్న బాధితులున్యాయం చేయాలంటూ కలెక్టర్ ను ఆశ్రయించిన పానగల్ శివం కాలనీ గేటెడ్ కమ్యూనిటీ వాసులు 20లోపు నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ కు ఆదేశించారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి: నాదెండ్ల మనోహర్

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# అభివృద్ధి పథంలో తుర్కయంజాల్

**-100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ప్రణాళికలు.**

**-మారనున్న తుర్కయంజాల్ రూపు రేఖలు.:మల్ రెడ్డి రంగా రెడ్డి.**

తుర్కయంజాల్,జనవరి 06(శాసన సభ ):
అభివృద్ధి పథంలోతుర్కయంజాల్ మున్సిపల్ పయనిస్తుందని, రానున్న 3 నెలల్లో పురపాలక సంఘ రూపు రేఖలు మారనున్నాయని రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం పుర పరిధిలోని తొర్రూర్ లో గల శ్రీరస్తు ఫంక్షన్ హాల్" లో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తుర్కయంజాల్ కు త్వరలోనే మహర్ధశ పట్టనుందని 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.పుర పరిధిలోని జనసాంద్రత రోజు రోజుకి త్వరితంగా పెరగుతున్నందున్న, అన్నీ మౌళిక వసతులు కల్పించెందుకు పాలక వర్గం, ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులను 2 నెలలో పూర్తి చేస్తామన్నారు.రూ.80 లక్షల నిధులతో పార్క్ స్థలాల ఫెన్సింగ్ వేయిస్తామన్నారు. రూ.,3 .75 కోట్ల తో అన్ని వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సి. సి రోడ్లు వీధి దీపాలు, పార్క్ ల అభివృద్ధి, టాయిలెట్ల నిర్వహణ, ఇతర మరమ్మత్తుల కోసం సాదారణ నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు.15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.54కోట్లతో రోడ్ల ప్యాచ్‌వర్క్‌లు, తాగునీటి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి, టి. పి. సి. సి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాన్ సునీల్, కౌన్సిల్



కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్, బీజేపీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్, కౌన్సిలర్లు నక్క శివలింగంగౌడ్, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనా విజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, జ్యోతిజంగయ్య, బొక్క శ్రీలత గౌతమ్‌రెడ్డి, కంబాలపల్లి ధన్‌రాజ్, మేతరి అనురాధ దర్శన్, రేవల్లె హరితాయాదగిరి, కొండ్రు మల్లేశ్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురురాజాలో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్.







. నంద్యాల ప్రతినిధి.
నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇంట్రా స్కూల్ గర్ల్స్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. గర్ల్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరి రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ వసుధా రాణి, వైస్ ప్రెసిడెంట్ మాధవి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి.మౌలాలి రెడ్డి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ లక్ష్మీప్రసన్న అతిథులుగా విచ్చేశారు. ముందుగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతర్ పాఠశాలలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ఈ సర్కిల్ క్రికెట్ క్రీడను 14 బృందాలుగా ఏర్పాటు చేసి ఘనంగా ఈ క్రీడలు నిర్వహించినట్లుగా చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. బాలికలకు అన్ని రంగాల యందు మమేకం చేస్తూ విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని సదుద్దేశంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని వివరించారు. అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వసుధారాణి డాక్టర్ మాధవి మాట్లాడుతూ గర్ల్స్ కు ప్రత్యేకంగా ఈ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన అమ్మాయిలు శారీరక దృఢత్వం కలిగి, ఒత్తిడి తగ్గి, మేధస్సు వికసించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయి. అమ్మాయిలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు అనడానికి ఇటువంటి క్రీడలే నిదర్శనం గురురాజా యాజమాన్యం విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడల పట్ల ఆసక్తిని కల్పించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు అనడానికి ఇవే తార్కాణం. విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. అతిథులు విజేతలకు మెమొంటోతో పాటు గోల్డ్ మరియు సిల్వర్ మెడల్ లను అందజేసి విజేతలకు అభినందన తెలిపారు.అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు పి.మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ సెక్రటరీ డి.నాగరాజు భరత్ రెడ్డి, ఓబులేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 మార్చి నాటికి దేశంలో నక్సల్స్ కథ ముగిస్తాం: అమిత్ షా

ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు పంజా విసిరిన ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో స్పందించారు. వచ్చే ఏడాది కల్లా దేశంలో మావోయిస్టులు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. దేశంలో 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని చెప్పారు.
నక్సల్స్ దాడిలో జవాన్ల మృతి పట్ల అమిత్ షా సంతాపం తెలియజేశారు. బీజాపూర్ జిల్లాలో నక్సల్స్ ఐఈడీ పేలుడుకు పాల్పడిన నేపథ్యంలో డీఆర్ జీ జవాన్లు మృతి చెందడం తనను తీవ్ర విచారానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆ వీర జవాన్ల కుటుంబాల్లో నెలకొన్న వేదనను మాటల్లో చెప్పలేమని పేర్కొన్నారు. వీర జవాన్ల ప్రాణత్యాగాలు వృథా కానివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. భారతదేశ గడ్డపై నక్సల్స్ ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని స్పష్టం చేశారు.

# విద్యార్థి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం

**-సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల మండలం గుమ్మడిదల గ్రామానికి చెందిన దేవర్ల ప్రభాకర్ కుమారుడు దేవర్ల కార్తీక్.. చదువుల్లో బాగా రాణించేవారు. అయినప్పటికీ కుటుంబ పరిస్థితి ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంప్రదించారు. ఈ మేరకు విద్యార్థి దేవర్ల కార్తీక్ పై చదువుల కొరకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చదువుల్లో బాగా రాణించి గ్రామానికి జిల్లానికి మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. ఇందుకు గాను కార్తీక్ తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

## ఏ అభివృద్ధి కార్యక్రమమైనా కుప్పంలో ప్రయోగించాకే

# రాష్ట్రంలో అమలు చేస్తాం

. రాష్ట్రంలో 20 లక్షల కుటుంబాలకు వారి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తాను సోలార్, విండ్ పవర్‌కు అధిక ప్రాధాన్యతను ఇచ్చానని... వీటి వల్ల కరెంటు ఉత్పత్తి చేస్తే చార్జీలు తగ్గుతాయన్నారు.

మన ఇంటిపైనే విద్యుత్ తయారీ

సూర్యఘర్ ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వారికి రెండు కిలో వాట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేందుకు సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఒక్కో కిలో వాట్ కు రూ.30 వేలు చొప్పున రూ.60 వేలు ఇస్తారని, అయితే రెండు కిలో వాట్స్ కరెంటు ఉత్పత్తికి రూ.1 లక్షా 10 వేలు ఖర్చవుతుందన్నారు. దీనివల్ల నెలకు 200 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. 60 యూనిట్లు కరెంటు వాడితే రూ.200 నుంచి 300 బిల్లు కడుతున్నారని... మన ఇంటిపైనే కరెంటు ఉత్పత్తి చేసుకోగలిగితే 60 యూనిట్లు వాడుకుని మిగిలిన 140 యూనిట్లు గ్రిడ్‌కు ఇవ్వవచ్చుని... అలా నాలుగైదు ఏళ్లు ఉత్పత్తి చేసిన కరెంటును గ్రిడ్‌కు ఇస్తే మీరు వాడుకున్న కరెంటు ఉచితంతో పాటు, ఐదేళ్ల తర్వాత ఆ ప్యానెళ్లు సొంతమవుతాయన్నారు. పైగా ఏడాదికి రూ.5 వేల వరకూ ఆదాయం వస్తుందని చెప్పారు. ఖర్చు లేకుండా ప్యానెల్స్ పెట్టడంతో పాటు నిర్వహణ బాధ్యతలు కూడా డిపార్ట్‌మెంట్ తీసుకుంటుందని, సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి వల్ల ఇళ్లకు, వ్యవసాయానికి ఉచితంగా కరెంటు ఇవ్వవచ్చున్నారు.

కాలుష్య కోరల్లో చిక్కుకున్నాం

క్యాన్సర్ వంటి రోగాలకు కాలుష్యమే కారణమని, మనం తినే తిండి, పీల్చే గాలి మొత్తం కాలుష్యమే అన్నారు. ఎరువులతో పండించిన పంట తిని మనం రోగాలబారిన పడుతున్నామని తెలిపారు. పొల్యూషన్ లేకపోతే 100 ఏళ్లు జీవించవచ్చని వ్యాఖ్యానించారు. ఇళ్ల చుట్టూ చెత్తాచెదారం వేయడంతో రోగాల బారిన పడుతున్నామన్నారు. చెట్లను పెంచాలని, ఆ గాలి పీల్చితే మీ ఆరోగ్యం బాగుంటుందని సూచించారు. మన కుప్పం నియోజకవర్గంలో కొన్ని చోట్ల 1200 అడుగుల లోపల నీరు ఉందని, వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రీనీవా పూర్తి చేసి కృష్ణా జలాలు కుప్పం నియోజక వర్గానికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. రాబోయే కాలంలో కుప్పం మొత్తం ఎలక్ట్రికల్ సైకిల్స్ రాబోతున్నాయన్నారు. కుప్పం నియోజకవర్గంలో పెట్రోల్ బంకుల మాదిరి చార్జింగ్ స్టేషన్లు పెడతామని చెప్పారు.

ఐదేళ్లలో కుప్పంలో అరాచకం సృష్టించారు

ప్రశాంతతకు మారుపేరైన కుప్పం నియోజకవర్గంలో గత ఐదేళ్లలో విధ్వంసాలు సృష్టించి, ప్రజలను ఇబ్బందులపాలు చేశారని సీఎం మండిపడ్డారు. ఇష్టానుసారంగా ఎవరైనా తోకలు జాడిస్తే కట్ చేస్తానని హెచ్చరించారు. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు

## మొదటిసారిగా ఆరోగ్యశ్రీ ప్రోత్సాహకం పంపిణీ

### -.రూ. పది లక్షల చెక్కును అందజేసిన కలెక్టర్

విశాఖపట్నం:- పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను సంబంధిత డాక్టర్లకు, నర్సులకు, ఎఎన్ఎం, పారా మెడికల్ సిబ్బంది, ఆయా, తోటీలకు అందజేయడం జరిగింది. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ రూ. పది లక్షల చెక్కును ఆసుపత్రి వైద్య పర్యవేక్షకురాలు డా. విశ్వ మిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ విభాగాన్ని ఎపివివిపి నుండి వైద్య విద్యకు మార్చిన అనంతరం ఈ ఏడాదిలో జమ అయిన రూ.పది లక్షలను ఆరోగ్య శ్రీ కింద చికిత్స పొందిన రోగులకు సేవల0ది0చిన ప్రతి ఆసుపత్రి ఉద్యోగికి వారి వారి కేడర్ల ప్రకారం ప్రభుత్వ నిభందనల మేరకు పంపిణీ చేయాలని ఆదేశించారు. అదే విధంగా పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను అందించడంలో చొరవ తీసుకున్న డా. విశ్వ మిత్ర ను కలెక్టర్ అభిన0ది0చారు. ఇక ముందు కూడా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలి

### వివేకనంద 162 వ జయంతి పరిష్కరించుకొని వ్యాసరచన పోటీలు

### మైత్రి ఫౌండేషన్, ఏబీవీపీ సంయుక్త నాయకులు



గుమ్మడిదల మండలం(ద

స్వామి వివేకానంద స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని.. మైత్రి ఫౌండేషన్ ఏబీవీపీ సంఘాల నాయకులు తెలిపారు. స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని గుమ్మడిదల గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులకు వివేకానంద మైత్రి ఫౌండేషన్ ఏబీవీపీ సంయుక్త నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతి చిన్న వయసునుండే ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయకుమార్ సభ్యులు నవీనసాగర్,శ్రీకాంత్,ఏబీవీపీ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ ఉదయ్ సాగర్,మణికంఠ,శివ,మణి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## విశాఖకు విచ్చేస్తున్న ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం

### - సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్





విశాఖపట్నం:-

ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయం చేద్దామని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ అన్నారు.ఈనెల 8 తేదీన విశాఖపట్నం రానున్న నేపథ్యంలో కూటమి మంత్రులు, విశాఖ పార్లమెంట్ సభ్యులు, ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులు,అధికారులతో కలిసి విశాఖ సర్క్యూట్ హౌస్ లో సమీక్ష సమావేశం సోమవారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా చేద్దామని స్థానిక నేతలతో చర్చించారు.ఉత్తరాంధ్ర వైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని అన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత మొట్టమొదటిసారిగా విశాఖపట్నంకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఘన స్వాగతం పలకాలని తెలియజేసారు. ఈ యొక్క పర్యటన ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని,రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అని ఏర్పాట్లు పూర్తి చేద్దామని అధికారులు, ప్రజా ప్రతినిధులు, అందరూ సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామని తెలియజేసారు.కార్యక్రమంలో మంత్రులు అచ్చన్ననాయుడు.. సత్య కుమార్ యాదవ్ విశాఖ పార్లమెంట్..సభ్యులు.భరత్ ,ప్రభుత్వ విప్ గణ బాబు , టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ , శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.. విష్ణు కుమార్ రాజు , వంశీకృష్ణ యాదవ్ ,సుందరపు విజయ్ కుమార్ , ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు , చైర్మన్ లు గద్దె బాబ్జి.,ప్రణవ గోపాల్ .. స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

దేవరకద్ర, జనవరి 6 కే శ్రీనివాసులు. కౌకుంట్ల మండల జడ్పీహెచ్ఎస్ 2006-07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన విద్యార్థులు 18 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకొని ఒకరికొకరు యోగాక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. అలాంటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 18 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హోదను మరచి రారా, పోరా, అంటూ పగలంతా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం విద్యను నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేతుర, రామాచారి, ఎండి. వాహీద్, వెంకటేశ్వర్లు, నరసింహులు, బాలలింగం, నాగేశ్వర్, ముస్తఫా, ఖలీద్, గోపాల్, బాలరాజ్ , రాంగోపాల్, మరియు పూర్వ విద్యార్థుల మిత్ర బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దాం

విశాఖపట్నం:- :- జనవరి 6 ప్రధాని మోదీ విశాఖ పర్యటన విజయవంతం చేద్దామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈనెల 8 తేదీన ప్రధాని విశాఖపట్నం రానున్న నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ కూటమీ నేతలు,అధికారులతో నక్కపల్లి మండలం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనితమాట్లాడుతూ నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి మోదీ శంకుస్థాపన చేయరున్నారని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు.మూడుసార్లు ప్రధానీ అయినా ప్రజాధారణ తగ్గని నాయుకులు నరేంద్ర మోదీ అని, మోదీ విశాఖపట్నం రావడం మన అందరి అదృష్టమని చెప్పారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు వేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలు పాయకరావుపేట నియోజకవర్గంలో ఒక్క కంపెనీ కూడా రాలేదని గుర్తు చేశారు.కనీసం పెండింగ్ లో ఉన్న బిల్లులు కూడా క్లియర్ చేయలేదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయని,బల్క్ డ్రగ్ పార్క్,స్టీల్ ప్లాంట్ రాకతో పెద్దసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని హెూం మంత్రి అనిత తెలిపారు.కార్యక్రమంలో టిడిపి,బీజేపి,జనసేన నేతలు,అధికారులు పాల్గొన్నారు.

## కొల్లూర్ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### - మైనంపల్లి హన్మంత్ రావు, 'కాట దంపతులు



పటాన్చెరు

తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్ గ్రామంలో కౌన్సిలర్ మయూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, నామస్మరణతో కొల్లూర్ గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు వారి సతీమణి సంగారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదపు శాతు గుమ్మడిదలలో గడ్డివాము దగ్ధం

### అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి ఘటన స్థలాన్ని పరిశీలించిన

### సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల మండలం (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాదపు శాతు పూర్తిస్థాయిలో దగ్ధమైంది.. స్థానికుల సమాచారం మేరకు విషాన్ని తెలుసుకున్న సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శివనగర్ గ్రామ పేదవారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆర్డీవోకు వినతి పత్రం అందజేత

జిన్నారం మండలం (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామస్తులు సంగారెడ్డి కలెక్టర్ ఆఫీసులో ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయం ఏమనగా 114 సర్వే నెంబర్లు గత 20 ఏళ్ల కింద కొంతమంది కి తోళ్ల కారా?నా కోసం స్థలం ఇవ్వగా అక్కడ రెండు మూడు కారా?నా మాత్రమే రెండు సంవత్సరాలు నడిపించారు ఆ తరువాత అక్కడ ఎలాంటి పరిశ్రమలు గానీ ఎలాంటివి లేకుండే మరి ఇప్పుడు దాని పక్కనే ఆనుకొని ఎల్ఈడి పార్క్ రావడంతో మాకు పట్టాలు ఇచ్చిరని సాకు తీసుకొని అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారు కావున శివనగర్ గ్రామస్తులు ఈరోజు ప్రజావాణిలో ఆర్డీవో కి వినతిపత్రం ఇచ్చారు శివనగర్ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క పేదవారికి ప్లాట్లు కేటాయించాలని ఆర్డీవో కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చారు వెంటనే ఆర్డిఓ స్పందించి ఎమ్మార్వో కి ఫోన్ చేసి చెప్పడం జరిగింది తక్షణమే ఇక్కడ చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి ఆర్డీవో చెప్పారు ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి ఉపాధ్యక్షులు కమ్మరి కృష్ణ శివనగర్ బూత్ అధ్యక్షులు ఆదిత్య కే వెంకటేష్ వడ్ల వెంకటేష్ కటికే సాదక్ శివనగర్ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 6వ తేదీ వచ్చిన ఉపాధ్యాయులకు జీతాలందక ఆందోళనలో ఉద్యోగులు..!

### -ఉద్యోగుల సంక్షేమం విస్మరిస్తారా సిపిఐ.

నంద్యాల ప్రతినిధి.

నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం నందు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రతినెల జీతాల కొరకు కూడా ఆందోళన చేసి ఉద్యమాలు చేసి అలసి పోయారు. కసితో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఈ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తప్పకుండా ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరవ తేదీ వచ్చిన ఉద్యోగులకు జీతాలు చెల్లించలేకపోయారంటే ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారా,కేవలం సంక్షేమ పథకాలపైనే ధ్యాస ఎక్కువగా ఉంచుకుంటున్నారా అలా అనుకుంటే గత ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లతో లక్షల రూపాయలు ఉద్యోగుల సొమ్ము పంచింది. అయినా ఆ ప్రభుత్వానికి ఉద్యోగులు గుణపాఠం చెప్పిన విషయం ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ఏది ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా మాత్రమే మళ్ళీ అధికారంలోనికి వస్తాము అనే భ్రమలు ఉంటే జగన్ ను చూసి అయినా సరే తన పంతాను మార్చుకొని ఉద్యోగులకు రావలసినటువంటి అన్ని సదుపాయాలు సకాలంలో సమకూర్చకపోతే ఉద్యోగుల పక్షాన రోడ్లపై ఉద్యమాలకు సిపిఐ సిద్ధంగా ఉంటుందని ఉద్యోగుల సంక్షేమం కూడా సిపిఐ పార్టీ బాధ్యత అని గుర్తుచేశారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

### -కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అమరేందర్ రెడ్డి.

దేవరకద్ర :మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌని అమరేందర్ రెడ్డి అదే గ్రామానికి చెందిన బుడగ జంగం రాములు 56 అనే వ్యక్తి సోమవారం నాడు ఆకస్మిక మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సహాయం అయిదు వేల రూపాయలను అందించారు. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలతో ఉంటుందని ఆయన వారికి కుటుంబానికి పరామర్శించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చంద్రశేఖర్ రాములు శ్రీనివాసులు విగ్నేశ్వర్ రెడ్డి చంద్రారెడ్డి రాజేశ్వర్ రెడ్డి మన్నెం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

గండీడ్ మండల భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లేపు మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి కొమురయ్య, కస్తూరి సుధాకర్, కస్తూరి జంపయ్య, విశ్వనాథ్ కాలనీ మహిళా పొదుపు సంఘం వివో అధ్యక్షులు స్వరూప, తదితరులు పాల్గొనడం జరిగింది. గెలుపొందిన వారికి 1,2,3 బహుమతులు మరియు పోటీలో పాల్గొన్న వారికి కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విశ్వనాథ కాలనీ వివో అధ్యక్షులు స్వరూప కి పోటీలో పాల్గొన్న అందరు కలిసి జ్ఞాపిక అందజేయడం జరిగింది.